# GOVERNMENT ORIENTAL MANUSCRIPT LIBRARY
# INDEXING FOR TELUGU MANUSCRIPT

| Sl. No. | Particulars | Details |
|---|---|---|
| 1 | Language | TELUGU |
| 2 | Material | Paper Mss. |
| 3 | Bundle Number | TEL B 0053 |
| 4 | Work Number | D 0803 |
| 5 | Page No ( From... To) | 1 to 19 |
| 6 | Name of the Work | TIKA |
| 7 | Subject | ITHIHASAM |

405

వైజయంతీవిలాసమునకు టీక.

202

D 803

# Vaijayanti Vilāsam ṭīka

21
23
21
24
89
2½

సమర్పణంబుగా। నారాయణార్పణంబూనిన। వైజయంతీవిలాసంబను।
మహాప్రబంధంబునకు। గథాక్రమంబెట్టిదనిన-

టీ. ఇటువంటి సుగుణసంపద్విశేషణములు కలిగినటువంటి శ్రీరామస్వా
మికి తెలియగా సమర్పణముచేసేటట్లుగా। నేను చెప్పేటందుకు పూను
కొన్నటువంటి। వైజయంతీవిలాసమనే। మహాగ్రంథమునకు। కథ
యొక్క క్రమము। ఎటువంటిది అంటేను-

౨ విలసిల్లునే। రాజధాని। బెయారుహరిసను।
సజ్జపూజ। యనంతశయనమూర్తి।
చెందెనే। కటకంబునందు। సంతత। సర్వ
పరిపూర్తి తాజ। త్రిపాద్విభూతి।
పుష్టికి। పట్టణంబున। శ్రీనా। ధ్రువము। లేదా
మూర్తులై। తన్నిత్యముక్తవరులు।
ప్రవహించెనే। విటు। పరిపూర్తి తిన్నో।
విరజాస్రవంతి। కావేరిపేర।
తేట శృంగంబు। వేణుం। కారవిగ్రహంబు।
వెలసె। శ్రీరంగ। దివ్యవిమానరాజ

మెచటు| నివసించె ని| టదాని నె| న్నదరమె|

పుణ్యనికరంబు| శ్రీరంగ పురవరంబు

టీక పద్మమే సింహాసనముగాంగలిగిన బ్రహ్మయొక్క| గూఢబుద్ధి| అన
గా| దేవతార్చన అయినటువంటి| శేషశయనుడైన విష్ణుమూర్తి
పట్టణమునందు| కేవలకనిపించెను| వైకుంఠపదవి| శాశ్వతమైన
టువంటి| సమస్తమైన సంపూర్ణతోటి| పట్టణమునందు| పొంది
ను| ఆవైకుంఠసంబంధమైన నిత్యముక్తశ్రేష్ఠులు| అనగా| పర
మపదవాసులు| గీర్వాణుయొక్క| వృక్షములయొక్క| తీగలయొక్క
స్వరూపములుకలవారై| పట్టణమునందు| పుట్టిరి| ఆయూ
కాశగంగ| కావేరి అనే నామము తోటి| అగస్త్య అనేప్రసిద్ధిచేత
ను| పట్టణమునందు| ప్రవహించెను-

— వేదములయొక్క శిరస్సుసూన్యా| ప్రణవస్వరూపముసూన్యా| అయిన
టువంటి| శ్రీరంగస్వామివారియొక్క| దేవతా సంబంధమైనవి
మానశ్రేష్ఠము| పట్టణమునందు| ఉన్నది| పుణ్యముల పాత్రమై
నటువంటి| ఆశ్రీరంగపట్టణమును| ఇప్పుడు| వర్ణించెటందుకు|
శక్యమా| అనగా| వశముకాదనుట-

ర ఆసించునె| పుడున| తాసక్తి| నెమ్మహా
నటుడునె| నగరి| కొంగాంగ
వారించంచు| వాగ్ధూమరు చేతిపేమనే|
పట్టణంబున| మూంగబారుదినము|
కాంక్షించు నిం| బుడు| పంరతానే| రాజ



ధానిలాపలను| పాదానపరత
కామించు| దేవర్షిగణాముత్| పసుతులు|
శ్వపశు| పక్షి| మృగాది| జంతువృత్తి|
విరజ| కావేరియై| పుట్టి| పరిపూర్ణవృత్తి|
పరమపదవల్లభుడు| రంగభర్తపేర|
నాయకుడుగాన| వైకుంఠనగరి| పేరా
యైన| శ్రీరంగపురము| శక్యంబె| పొగడ|

టీ ఆసాంబమూర్తి| పట్టణముయొక్క| కొంగాంగదాసరి అంత్య
టందుకు| అతిశయమైన శ్రద్ధచేతను| పట్టుడున్న| కోరుకొంటూ
నుండునా| బ్రహ్మదేవుడు| పట్టణమునందు| యాగవాసయ్య
ధర్మమును| అతిశయించినప్రేమచేతను| కోరుకొంటూనుండును|
దేవేంద్రుడు| సంతోషముతోటి| పట్టణమునందు| యాగవార
ధర్మమును| కోరుకొంటూనుండును| దేవర్షులయొక్క సమూహము
ములు| పగాప్రపట్టణమునందు| కుక్కలు| పసరములు| పక్షులు| మృ
గములు| మొదలైనటువంటి| జంతువులయొక్క వృత్తిని| కోరుకొం
టూనుండును| ఆకాశగంగ| ఆ శ్రీరంగముచుట్టు| అగస్త్యవలెనే|
కావేరినదియై| భూమియందు పుట్టెను| వైకుంఠమునకు ప్రభు
వైనటువంటి| శ్రీమహావిష్ణువు| రంగస్వామి అనే నామముచేతను|
అధిపతిగనుక| వైకుంఠపట్టణము| తానే అయినటువంటి| శ్రీరం
గపట్టణమును| వర్ణించెటందుకు| తరమా| అనగా| శక్యముకాదను
ట-

అనగా శ్రీరంగమందు కొంగాంగ అరు ఆడే దాసరి| తాండవవిద్యాను
రంధరుడైన శివునికంటె అధికుడనన్నా| శ్రీరంగమందలి యాగవాదుస
కలవేదశాస్త్రాదివిద్యలుచదివిన బ్రహ్మకంటె అధికుడనన్నా| శ్రీరంగమం

ము ఉపాదాన పరుడైయుండే మనుష్యుడు త్రిభువనసామ్రాజ్యము
నుభవించే యింద్రునికంటె అధికుడన్ని। శ్రీరంగమందుండే జలనకపక్షి
పక్షి మృగాదులు। దేవర్షిసమూహములకంటె ఉత్తమ జన్మములు
గలవి అనిన్ని తాత్పర్యము॥

౬ రమణా। జెలంగుస। న్నగరి। రంగవిమాన। శిఖాప్తురత్నమం
భ ములు। నిజాంగదయుం బారయు। (బ్ర)త్యహము। జితసహో। శిఖ్యా
దమునసదా। భజించు। ననుదార్ష్యు। రమాపతి। యెటివికర
త్న ముగనని సంతరత్న తత్త్వధా। యెనుచుం। దదపాంస్తు। తేజుకై॥

టీక సౌందర్యముచేతను। జెప్పుచున్నటువంటి। అప్పట్టనాముందరి। రంగవి
మానము యొక్క। శృంగములయందరి। స్థాపింపబడినమాణి
క్యములు గలిగినటువంటి। కలశములను। తనయొక్క దేహము
శోభకే టట్టుగా। (ప్ర)తిదినమున్ను। ప్రాతఃకాలంబే। సూర్యుడు।
అతయొక్క। రత్నకలశకాంతులచేతను। ప్రేరేగాట్టుబడినటువంటి
తేజస్సుగలవాడై। తప్పకచూచి। లక్ష్మీనాథుడైన రంగపతి।
నన్ను। యీకలశస్థాపితములైన రత్నముల లోనొకరత్నము
నానట్టుగా। ప్రాందించుము। నాకు యిప్పుడు వ్యంజ్ఞాన భార్గమణి
ధర్మము। పూర్వము। అనిపలుకుచున్నా। మనస్సు యెంకుయె
ల్లప్పుడున్ను। సేవించును॥

అనగా యీచెప్పుటచేతను। రంగవిమానశృంగాగ్ర కలశము
లుసూర్యుని వెరయుచున్నవనిన్ని ఆకలశములయందలి రత్నము
లుసూర్యుని తిరస్కరించుతూనుండే కాంతులుగలిగియున్నవని
న్ని భావము॥

౭ పతరి। జంద్రపుష్కరణి నీతలువెట్టైదు। వేల్పుచాలు। ప్ర
స్నాత జనాం। ఘుముల్। చనెడుచందము। దజ్జలజాత భృంగసం



ఘాంతములు ప్పురంబెగయుక్కైవడియున్ని। పరింపనెక్కతి
కృతి విలయంగరామ నెంకె యుప్పటికిం। బెరికించు। ఘుంకృతుల్॥

టీక యేకాలమందున్ను। చంద్రపుష్కరణియందు। సోదులాడుచూ
నుండే। దేవతాసమూహము। ఉషఃకాలమందుస్నానముచేసిన
వారియొక్క। పాపములు। పోతూవుండే విధమున్ను। ఆచంద్ర
పుష్కరణిసంబంధమైన కమలములయందలి। తుమ్మెదలయొక్క
గుంపులు। ప్రతిదేవి పోతూవుండే విధమున్ను। విచారించగా। ఒక్క
లాగుననే వుండే। తలియుటకు శక్యముగాకుండా వుంటుటచేతను। కొంత
సేపటికి। అనగా అధికప్రయత్నముచేతను। ఝుంకారములను। వినకగా
చుకానును। అనగా ఝుంకారములుచేసేవాటిని తుమ్మెదలనుగాను
న్నుకమువాటినిపాపములను గానున్నా తెలుసుకొనును అనిభావము॥

అనగా చంద్రపుష్కరణిలోతెల్లవార అయిదు గడియలు గలదనగా
యెవరున్నాననమునేయుదురో వారిపాపములు నల్లనిరూప
ములచేత ను అసమయానకు వికసించే కమలములయందుండే తు
మ్మెదలు ప్రతిలేచిపోతూనుంటే వాటితోకూడా కలిసియెగిరిపో
తూనుండునని యుద్దవము॥

సారె సారెకు। బారతరుప్రేరగంధు
లాడు। కావెజనేట। బెంపైనస్పైరు
పంటద్రాక్షంబులలుకంగబండినట్టి
పుడమిలోవట్టు కరువ్వె రథాగులయ్యె
మాటిమాటికిన్ని। శ్రీరంగపట్టణమునందలి కర్పూరవాసనలవంటిదేహా

వాసనలుగల స్త్రీలు స్నానము చేస్తూనుండే కావేరియొక్క నీళ్లు

తో దివ్యద్రిబొందినటువంటి వరిపైరుయొక్క పండినగింజలను చిల్కలు

పండినటువంటి భూమిలాగాపలివద్దు కర్పూర భోగులనే పేరుగలిగి

నవారయెను - - - -

అందు - - - -

టీక ఆపట్టణమునందు - - - -

౮ అలికాదికాంగంబులనుగులై శ్రీచూర్ణ

భువశ్శోద్ధపి పుండ్ర బాంధవమునెరప

వదనాంబుజములు దివ్యప్రబంధానుసం

ధాన వాసనతోడ నంటుసేయగ

కంఠదేశంబులు కమలాక్షతులసికా

మాలికాసాహర్ద లీలనడుప

బాహుమూలములు శంఖచక్రసుదర్శనపాంచ

జన్యలాంఛనమైత సంపుటింప

౧౦ నాబువంబువ ఫేదమహాబ్ధివంబు

దక్షిలచేతన సంరక్షణావతీర్ణ

విష్ణుపరాన్వయము వార్తులవ్వేటనుండ్రు

భాగవతులాత్మవిదసేనురాగమతులు

టీక సెనలు మొదలైనవటువంటి అవయవములు అనుకూలమై

శ్రీచూర్ణముతో వివిణ్ణి తెల్లని తిరుమణితోటిన్ని యుక్తమైననిలువు

బొట్టుతోటి బంధుత్వము చేస్తూనుండగానున్న పద్మములవంటి



ముఖములు శ్రేష్ఠమైనటువంటి ద్రావిడగ్రంథములయొక్క అనుసంధా

నమనేటువంటి సంసారము తోటి చెలిమె చేస్తూనుండగానుండను

మెడలు తామరపూసలయొక్క తులసిపూసలయొక్క పేరు

లతోటి సువాసనవమును అనగా స్నేహభావమును నడుపు

తూనుండగానున్న భుజములు ప్రకాశిస్తూనున్నటువంటి చక్ర

ముయొక్క శంఖముయొక్క చిహ్నములతోటి స్నేహమును

పొందుతూనుండగా సంసారసంబంధమైనటువంటి దుఃఖమనే

పెద్దసముద్రమునందు మునుగుతున్నటువంటి సమస్తమైనటువంటి

జీవులయొక్క సంరక్షణముకొరకు అవతరించినటువంటిన్ని రెండవ

విష్ణుస్వరూపములుకలిగినటువంటిన్ని బ్రహ్మజ్ఞానవిద్యయందు

తి ప్రేమతోగూడిన బుద్ధులుగలిగినటువంటి భగవద్భక్తులు ఆశ్రీరం

గపట్టణమునందు కాపురములుందురు

౧౧ రమణీయుతేభో విరాంబులు రాంబులు

పటువరాత్రము సముద్భటులు భటులు

భుజబలోద్ధరిత దిగ్గజములు గజములు

చరణవేగజితార్క్ష్యహరులు హరులు

వివిధశ్రీమంత్రిత విబుధులు విబుధులు

కవితాభినవమురుత్కవులు కవులు

రతిరాజకంతహారమణులు రమణులు

సుకృతసంతతులీవర కులలును

౧౨ గలిగి కైవల్యఫలదాయకక్షితీంద్ర

భూమిరుహవలియగు కప్పురీమతల్లి

విలాసము ననశ్వరము గాక విలాసనరసి
శాశ్వతంబు గనేలున ధీశవిరుండూ॥

టీక చక్కనైనటువంటు తేబుస్సు గుండు ఆవిరాబులనగా సూర్య చంద్రులైన
నటువంటు। రాబులు నున్న సముద్రమైనటువంటు శాస్త్రము చేతను। అ
ధికమైనటువంటు। పదాములు నున్న। భుజముల యొక్క బలము చేతను
వగ్గపరిచబడినటువంటు దిగ్గజములు కలిగినటువంటు। ఏనుంగులు నున్న
వాంఛవేగము చేతను। బంయించబడినటువంటు। సూర్యుని గుర్రము
లు కలిగినటువంటు। గుర్రములు నున్న। అనేక ప్రకారములైన గు
గవ్రతచర్యలగుండు వెస్సగాతె విసిన వారైనటువంటు పెద్దలు నున్న
అనగా। బృహస్పతి సౌత్రములు నున్న। కవిత్వమందు నూతనమైన
దేవతా కవులైనటువంటు అనగా గురుశుక్రులైనటువంటు కవులు నున్న
మన్మథుని యొక్క కంఠము నందుండే నవరత్నహారముల గుండవి
రత్నములవంటు స్త్రీలు నున్న। శ్రేష్ఠములైనటువంటు నానాగుప్రవర్త
నములు కలిగినటువంటు। వర్తకులు నున్న। అనగా। కోమటులు నున్న
కలిగినది యొక్క మొక్కు ఫలమును। ఇచ్చెటు। భూలోకము నందువికల్ప
లత అయినటువంటు పట్టణ శ్రేష్ఠమైన ఆ శ్రీరంగక్షేత్రము విలాసు
కాలము నందు స్థలము గాకుండా ప్రకాశించగా వెదకి ఎల్ల
ప్పుడు నున్న ఏలుతూనుండే అధిపతి॥ గుపరంటె ముందరి పద్యముతో

౧౩ విలసన్నైగ్రాధ దశశాయి శాంబరి
బాలకుండు త్రిలోకపాలకుండు
కమలాకపాలకుంకుమపత్ర రచనావి
చక్షుగుండు గజేంద్ర రక్షుగుండు



వివిధ షోడశ సహస్ర విలాసినీ చిత్త
రంజనుండు నిశాట ఖండనుండు
సనకాది సంయమీశ్వర లోచన చకోర
చందిరుండు సుధాబ్ధి మందిరుండు

౧౪ చరణనీరాజ నత్రిగూర చరణ కలిత
నమదువారాస ఖుశత మఖప్రముఖాది విబు
రాజ కోటీర కోటు విరాజితాబ్జ
రాగ రత్నప్రభుండు శ్రీరంగ విభుడు

టీక కల్పాంతము నందు మర్రి సంబంధమైనటువంటు ఆకు మీద శయనించిన
టువంటు। మాయా బాలుడైనటువంటున్ను। ముల్లోకములకు నున్న
రక్షకుడైనటువంటున్ను। లక్ష్మీ దేవి యొక్క। చెక్కిళ్ళ యందలి। మకరికా పత్రముల
యొక్క ప్రారంభము నందు నేర్పరి అయినటువంటున్ను। గజేంద్రుని రక్షిం
చినటువంటున్ను సమస్తమైనటువంటు పదియారువేల సంఖ్య గలిగిన రా
జకన్యల యొక్క మనస్సులను రంజింపచేసేటువంటిన్ని రాక్షసులను సం
హరించేటువంటున్ను సనకుడు మొదలైనటువంటు మునీశ్వరులయొక్క
కన్నులు అనే। చకోర పక్షులకు। చంద్రుడైనటువంటిన్ని। పాలసముద్రమే
ఇల్లుగా కలిగినటువంటున్ను। పాదములకు నివాళి ద్రిప్ప టను ఆచరిం
చడము నందు। ఒప్పుతున్నటువంటు, నమస్కరిస్తూ నున్నటువంటి। శి
వుడు నున్న ఇంద్రుడు నున్న మొదలైనటువంటి దేవతా శ్రేష్ఠుల యొక్క
కిరీట సమూహము నందు మిక్కిలి ప్రకాశిస్తూ నున్నటువంటు। పద్మరా
గములయొక్క కాంతి కలిగినటువంటు। శ్రీరంగస్వామి

౧౫ ఆ మహాదేవు కరుణా కటాక్ష వీక్ష

గా ప్రభావంబువలననిబుధ్రబులకు

దురితరోగాపహృత్తన్ఫుల్ దొలగజెలగు

పున్నెరముతల్లి శ్రీరంగపురముతల్లి

టీక దేవతలోకశ్రేష్ఠుడైనయట్టి శ్రీరంగస్వామియొక్క దయను తొలగూడుకొని

నటువంటి శ్రీగంటుచూపులయొక్క మహిమవల్లను స్వీకరింపుమైనభు

నులకు పాపములు సమస్త పొందకుండా సుకృతలక్ష్మికి (జన్మస్థానమై

నటువంటి శ్రీరంగమనే పట్టణశ్రేష్ఠము ప్రకాశించునని -

౧౬ విబుధయువతీవిమలప్రభూతమహిమల్ విశ్వాసితయైతత్పరో

భయపార్శ్వంబుల నప్రమత్తపరివాహాభావంబునం బోల్పునా

మయపుణ్యాకర వారివారినిధి కంగా రాపు దేవేరి వా

దయితా బ్రింద్రకుమారికుంభవసాధ్వీ కావేరినా

టీక నాశనములేనటువంటి సుకృతములకాస్పదమైనటువంటి (ఆదికము

గలిగినటువంటిన్ని సముద్రునకుప్రియభార్యయైనటువంటిన్ని బ్రహ్మ

నామములుగలసహ్య పర్వతశ్రేష్ఠమునకు కొమార్తె (ఆయినటువం

టిన్ని అగస్త్యునకు సాధ్వీభార్యయైనటువంటి కావేరి అనేటట్టి

గా ఆకాశమువల్ల బుట్టిన గంగవలెనే (మితములేనట్టుగాను అధిక

మైయున్న ప్రభావముచేతను ప్రసిద్ధిగలదై ఆ శ్రీరంగపట్టణము--

యొక్క రెండుప్రక్కలను న్ను అనగా చుట్టున్ను ప్రయత్నములేకనేయే

ర్పడినటువంటి అగడ్తయొక్క ఆకృతిచేతను ప్రకాశించును ||

౧౭ ఆసరిదగ్రశిఖడబం

పైసప్తశతోర్ధ్వశిఖధరామరనివహా



వాసముమండంగుడియను

ధరాసురపురమొకటి వెలయును ధరాసురపురమై

టీక నదులలోకశ్రేష్ఠమైనటువంటి ఆకావేరి తీరమునందు అభివృద్ధికలదై

ఏడునూరులగు సంఖ్యగలిగినటువంటు పురశ్రేష్ఠుడైనటువంటి బ్రా

హ్మణులయొక్క సమూహముయొక్క ఇండ్లుకలిగినటువంటి

మండంగుడి అనే ఒక బ్రాహ్మణాగ్రహారమైన గ్రామము భూ

లోకస్వర్గమై ప్రకాశించును -

౧౮ ఇందిరాసఖుడను పేరనందనుండు

నాదినారాయణుండు లోకైకభర్త

ఘోరకలికాలకలుషాంధకారతతులు

దొరయకుండ గ్రపాద్రోష్ఠి బరగచొని

టీక జగత్తులకు ముఖ్యప్రభువైనటువంటు కారణుడైనవిష్ణు మురారి భ

యంకరమైనటువంటి (కలియుగసంబంధమైన పాపములనే చీకటుల

యొక్క సమూహములు పొందకుండా దయతో కూడుకొనిన -

చూపును ప్రసరింపచేసి ఇందిరాసఖుడనే నామముతోటి మండం

గుడి అనే గ్రామమందు వసించి ఉండును (- ఆ నగా ఆగ్రామ

ము లో ఇందిరాసఖస్వామి అనే విష్ణుమూర్తి గలడనుట ||-

౧౯ పారంపర్యసమాహితత్వయనుమను బ్రహ్మజ్ఞలామర్త్యయనుచూ

డారాధ్యస్ఫుటశేముషీకులరిషడ్వర్గోదితాతంకధీః

కారిసన్యంతులు నిత్యభాగవతకైంకర్యానురక్తుల్ నవ

శ్రీరామానుజలప్పురమున శ్రీవైష్ణవాగ్రేసరుల్

టీక మండంగుడి అనేఆ గ్రామమునందలి శ్రేష్ఠులైన శ్రీవైష్ణవులు వంశము
లయొక్క పరంపరలవల్లను పొందబడినటువంటు భగవంతునియొక్క ఆచా
ర్యునియొక్క మంత్రములరెంటివల్లను పరబ్రహ్మను తెలిసినవారున్ను
వేదశిఖా అనగా వేదాంతమునందు నఅంకురించినదై వికసించినటువం
టి బుద్ధిగలవారున్ను కామక్రోధలోభమోహమదమాత్సర్యము
లనే శత్రుషడ్వర్గమువల్లను ఉదయించినటువంటి ఉపద్రవములను
తిరస్కరించిన మనస్సులుకలవారున్ను నిత్యమున్ను భగవద్దాసులైన
భాగవతులయొక్క సేవయందు అనురాగములుకలవారున్ను
నూతనులైనటువంటు శ్రీరామానుజగురుస్వరూపులున్ను - - -
మరియునందు॥ - - - మరిన్ని ఆగ్రామమందు॥

౨౦. వేదవేదాంగాది విద్వన్ప్రవీణుండు
పరతత్వవిజ్ఞానపారగుండు
నిత్యభాగవతార్చనాసక్తసకస్వాంతు
డఖిలజీవదయాపరైకబుద్ధి
యతుపత్రైకాదశీవ్రతనిష్ఠశీలుండు
ద్వాదశీపారణోత్సవవిధాయి
యగణితశమదమాదిగుణసంపన్నుండు
త్రిభువనస్తుత్యనిర్నిద్రయశుడు

౨౧. వంశపారంపరీలబ్ధవైష్ణవాంక
పంచసంస్కారవిభవవిభ్రాజమాను
డాత్మసన్నిహితాదినారాయణాంఘ్రి





యుండు నారాయణాహ్వయుండు కగృహపతి

టీక వేదములున్ను శాస్త్రములున్ను మొదలైనటువంటి చదువులయందు
నిపుణుడైనటువంటిన్ని పరతత్వసంబంధమైనటువంటి విశేషజ్ఞానముయొక్క పా
రమునుముట్టినటువంటిన్ని అనగా బ్రహ్మజ్ఞానమునుతెలిసినటువంటు
వాడనుట నిత్యమున్ను భగవద్భక్తులైన వైష్ణవులయొక్క పూజయం
దు అతిశయమైన ఉల్లాసముకలిగినటువంటిమనస్సుకలవాడున్ను
సమస్తమైనటువంటి జీవులయందు కృపావశమైనటువంటిన్ని ముఖ్య
మైనటువంటి బుద్ధికలవాడున్ను సమానములేనటువంటి ఏకాదశీవ్ర
తమునందలి నిత్యమైననిష్ఠకలవాడున్ను అనగా నిశ్చలమైన నేమ
ము కలవాడనుటి। ద్వాదశీవ్రతదినముయొక్క ఉత్సవమునకు వి
ధాయకుడున్ను లెక్కింపవశముకానటువంటి శాంతమున్ను
దాంతమున్ను మొదలైనటువంటి సుగుణసంపత్తికలవాడున్ను
మూడు లోకములున్ను స్తోత్రము చేయతగినటువంటిన్ని ప్రకా
శమైనటువంటి కీర్తికలవాడున్ను। వంశముయొక్క పరంపరవల్లను
ప్రాప్తమైనటువంటి విష్ణుసంబంధమైన చిహ్నాలైనటువంటి పంచసంస్కా
ర అనగా తాపపుండ్రనామమంత్రయాగములనే పంచసంస్కారము
లయొక్క వైభవముచేత నుమిక్కిలిన్ని ప్రకాశిస్తూనున్నటువంటిన్ని।
మానసమునకు సమీపవర్తి ఆయినటువంటి మూలపురుషుడైన
శ్రీమన్నారాయణదేవునియొక్క పాదములుకలిగినటువంటి నారా
యణుడనే పేరుకలిగినటువంటి ఒకగృహస్థు ఉండును - - - -

౨౨ ఆనారాయణుడు ధర్మపత్నిపతిసేవాలోలసంశీలితా

మానవతీద్విదగన్నిపుణ్యయుసమరసాచారశృంగారవి
లాసనిస్సారితవిశ్వలోకమహాశాలావన్నివతీస్వయు
శ్రీనీరాకరలక్ష్మియున్నదగు లక్ష్మీనామధేయంబునన్

టీక నారాయణుడనేపేరుకలిగినఆబ్రాహ్మణునియొక్కగృహస్థధర్మము
లకు ముఖ్యమైనభార్యపెనిమిటియొక్కపరిచర్యయందు ఆసక్తికలిగిన
టువంటిన్ని ఆచరింపబడినటువంటిన్ని లోపముకానటువంటిన్ని మిక్కిలిన్ని ప్ర
కాశించుచున్నటువంటిన్ని లెక్కకుమిక్కిలి అయినటువంటిపుణ్యములు
కలదిన్ని సమానములేనటువంటిన్ని అతిశయమైనటువంటిసౌందర్యము
యొక్క విలాసముచేతను విస్తరింపబడినటువంటి సమస్తమైనలోక
ములయందలి స్త్రీలయొక్క చక్కదనము కలిగినటువంటిదిన్ని బ్రాహ్మణ
వంశమనేటువంటి శోభాయుక్తమైన సముద్రమునకు లక్ష్మీదేవి అయి
నటువంటిదిన్ని లక్ష్మి అనే పేరుచేత సుస్తోత్రము చేయదగును - - -

గీ. శ్రీరమణీతనాలక్ష్మి
నారాయణులుండ్రు మనుబునారిపురుషా
కారము దాల్చినలక్ష్మీ
నారాయణులనిబగబ్బనంబులుపొగడన్

టీక. సంపత్తులయొక్కప్రలపూర్ణమువచేతను ఆలక్ష్మీ నారాయణులు -
అనగా ఆదంపతులు మనుష్యసంబంధమైనస్త్రీపురుషాకారములను
ధరించినటువంటి లక్ష్మీనారాయణులని అనగా లక్ష్మీదేవిన్ని విష్ణువున్ను అని
నిలోకమునందలి ప్రబలు స్తోత్రము చేస్తూనుండగా ఉండురు - - -

చిర. ఇట్లుదంపతులు నిజశీలబునసుప్త నిత్యానుకూల దాంపత్యంబునం



ప్రవర్తింపుచుండ నంతనొక్కనాడు

టీక ఈప్రకారము భార్యాభర్తలు సదృశమైన సద్వృత్తిచేతను ప్రబల
కు స్తోత్రము చేయతగినటువంటిన్ని నిత్యమైనటువంటి అనుకూల-
మైనదాంపత్యము చేతను నడిపిస్తూ నుండగా అటుతరువాత ఒ
కానొకదినమునందు -

సీ. మహనీయరుద్రాక్షమాలికానివహంబు
కురుచబొద్దులచుట్టుకొననమర్చి
శ్రీవత్సఖురశృంగసహితమైనకపారు
సారంగచర్మంసముననబూని
పృథులసాలగ్రామపేటిసహితమైన
కకపాలకక్షభాగమునదాల్చి
కాషాయకావేనకలితమస్కరిదండ
కుండికల్ బేదోయుంకుదురుకొల్పి

గీ. అడుగడుగునకు నారాయణస్మరణతంచు
నరుగుదెంచె దదీయగేహంబునకును
మాధుకరవృత్తి తనయయాత్ర మహిచరించు
యతివరుండొక్కరుండు మధ్యాహ్నవేళ

టీక ప్రభావముకలిగినటువంటి రుద్రాక్షలయొక్క మాలికలయొక్క సమూ
హముకొంచెమైనటువంటి బోడితలయందు చుట్టుకొనేటట్టుగా-
ను అమరించుకొనిచెవులతోటిన్ని మెలిగముతోటున్న గట్టలతోటున్న కొమ్ము
లతోటిన్ని కూడుకొనినదైనలుపుచేత ఒప్పుతున్నటువంటి ఇర్రిచర్మము
నుభుజమునందు ఉంచుకొని గొప్పదైనటువంటి సాలగ్రామముమూరు
లయొక్క పెట్టెతోటి కూడుకొనినటువంటి కక్షప్రాల చంకనువహించిన-

కొనికా వి గుడ్డగొరచేతొంటె బప్పు తున్నటువంటియతులకు అర్హమై

న దండము నున్నా కమండలువును నున్నా రెండుచేతులయందున్నా

చక్కగాని.. విపికొని - - -

- నడిచేపప్పుడు అడుగడుగునకు నున్నా నారాయణా అని అనుకొం-

టు నున్నా భిక్షావృత్తి చేత దేహయాత్ర తొటిభ్రామియుండుచరి

స్తూ నుండే యతిశ్రేష్ఠుడు ఒకానొకడు మధ్యాహ్నవేళయందు

ఆ లక్ష్మీనారాయణులయొక్క ఇంటికి వచ్చెను - - -

౨౭ వచ్చినయతివరునకు వైష్ణవసతి

భిక్షదెచ్చినతడవ్వగా త్రిభ్రుచి

రెండునపళ్లు భిక్షనే నడి దననుచు

సెల్లకచనంగనతనికప్పనితయునాయె

టీక ఈప్రకారము తనయింటికి వచ్చినటువంటియునీంద్రునకు వైష్ణవశ్రేష్ఠ నా

రాయణుని భార్య అయిన లక్ష్మి భిక్షాన్నము తీసుకుని రాగా ఆ

యతీశ్వరుడు వేడిచూపులవంటి చూపులు కలిగిన యస్త్రీని చూ

చి ఎక్కడను నున్నా బిడ్డలులేని వారిచేతిభిక్షను నేను తీసుకోవడము లే

దని తీసుకోక పోతూనుండగా ఆయతని గూర్చి ఆ లక్ష్మి పలికెను-

౨౮ మహాత్మా వైష్ణవగృహంబున దేవపూజానంతరంబున నతిథిభా

గంబు విభజించియుంచిన విష్ణుప్రసాదంబు ప్రాకృతాన్నంబునబో

లే నుల్లంఘింపందగునే మాయెరుంగని యర్థంబు నుంగలదే యేతద

౨౯ ర్థంలు చిత్తంబునకుం దెచ్చుకొనుండనిన నతండదియుల్లిత్కా నిశ్చయించి నెమ్మ

నంబునందెలసి యమ్మాధుకరంబు గైకొని చనియె నంతనక్కాంతారత్నంబ

తిథివాక్యంబు మనంబునకు ఘనంబైన ఖేదంబునాపాదింపఁ జింతాక్రాంతయై-



టీక ఓయి మహానుభావా వైష్ణవులయొక్క ఇంట పూర్వదేవతార్చన అయినత

రావాత అతిథులయొక్క అంశము భాగించి ఉంచినటువంటి దేవతాని

వేదనమైన అన్నము ను సంస్కారహీనులయొక్క అన్నము వలెనే గ్రహించ

కపోవడము తగునా అనగా తగదనుట మాకు తెలియనటువంటి శా

స్త్రార్థము కలదా అనగా లేదనుట ఈ చెప్పిన తాత్పర్యము ను మనస్సు

కు తెచ్చుకొనుండనిన అనగా మనస్సులో యోచించుమనుట ఆయతీ-

శ్వరుడు ఆమె చెప్పిన న్యాయము ప్రకారము కానే నిశ్చయించుకొని మ

నస్సునందు తెలుసుకొనినవాడై ఆ మాధుకరము ను గ్రహించుకొని-

పోయెను అటువంటి అదటస్త్రీలలో శ్రేష్ఠురాలైన ఆ లక్ష్మి అతిథియై వచ్చి

న యతీశ్వరుని వాక్యము మనస్సునకు అతిశయించిన దుఃఖము ను-

పొందింపగా విచారగ్రస్తురాలై

౩౦ దానధర్మము లెన్నిచందములైన

జగనెంచ చనగల్గునే సుగతి బుగతి

సార లౌకికవైదికాచారనియమ

కలనగల పుత్రతిలకంబువలనగాక

టీక షోడశమహాదానాది దానములను నున్నా సప్తసంతానాదిధర్మము

లను నున్నా ఎవిన్నవిధములచేతనైనా ఒప్పేటట్లుగా చేసినప్పటికిన్ని భూమి

యందు సద్గతి కలుగునా అనగా కలుగదనుట యిక నేమంటే బలమై

బలమైనటువంటి లౌకికులు ఆచరిస్తూ నున్నటువంటిన్ని వేదోక్తములైనటు

వంటి సదాచారములయొక్క నిష్ఠయొక్క సాంగత్యము వల్లనున్న కలిగినటు

వంటి శ్రేష్ఠుడైన కుమారుడి వల్లనే కాక అనగా కొడుకు వల్లనే సద్గతి సద్గ

తి కలుగునను-

౩౧ అనివిచారించు సమయంబునందదియుపర్త సనుదెంచి తన్నసూనాతైకల్పం

బుగా నుండియుదిరెమికారగంబవిననయస్వపతియువివాక్యంబునెరుం
గించివతికినట్లనిరెం

టీక అనియిా ప్రకారము ఆలాంఛనస్తనున్నటువంటి వేళయందు ఆస్త్రీయొక్క పె
నిమిటి అయినవారాయణుడు వచ్చి ఆమెయొక్క మనస్సు వాస్కలపడడమును
చూచి అనగా గ్రహించి ఇట్లా చింతచేయుడమునకు ఏమి నిమిత్తమని అడిగి
తే ఆలక్ష్మి సన్యాసి అని పోయిన మాట తెలియచెప్పెనమిటి నిగూర్చి ఈ
లాంగని పలికెను

త్రి దాండ్రయూకులమంచు సెంచదగు సాధుస్తుత్యవంశంబునన్
పాత్రత్వంబున దెబుర్లెబునంబు బాందిరన్ వేల్పురా
గ డాపోస్ఫ్యబునాళికిపెయునసత్క్రియింబ దీపించినన్
గ డాలైన వధూటి బుస్సమిది పేకొనెనిష్ఫలంచిమ్మహా

టీక ఈ వంశము ఘనమైన్నరా అని కానియాడ దగినటువంటి సజ్జనులకు
పాత్రమయు చేయుతగినటువంటి కులమందు బోడ్డునమాశిక్యముతో
ప్రకాశించి పుట్టినప్పటికిన్ని అనగా బొడ్డున మాశిక్యము పెట్టుకుని పుట్టిన
ప్పటికిన్ని యాస్త్రీ పోషించదగి బుససముఖాహమునకు దేవతా సంబంధ
మైన గిద్దరా అనగా కామధేనువత్రాత్రి సెట్టుగా శ్రేష్ఠమైన ప్రఖ్యాతిచే
తను ప్రకాశించినప్పటికిన్ని గొడ్డుపోతు అయిన యా ఆడుదానికి పుట్టు
కయాభూమియందు తలచడమునకే ఫలము లేదు అనగా గొడ్డాలైన
ఆడుదానికి పేరూ పెంపు ఏమిన్ని లేదనుట

త్రి దేహియుని చెయిసాచిన దేహాకిడను
మనకు భాగింపదగినట్టి ధనమొసంగి
నందనానందమోడావెసంది రాధి
పతికి నెపమేమి మనముజేసితిమొకాని



టీక పెట్టుండి అని చెయిస్సాచినటువంటి అర్థికి పెట్టేటందుకు పూర్వమునకు జ
ద్రరికిన్ని అనుభవించేటందుకు తగినటువంటి ద్రవ్యమును ఇచ్చి కొడుకులసం
బంధమైనటువంటి సంతోషమును [illegible] వ్యక పొరయెను లక్ష్మీదేవికి పెనిమిటి
అయినటువంటి విష్ణువునకు మనము ఏమి నెపమును అనగా ఏమి తప్పు
తము ను చేసినామో కాని అనినన యస్వతివకు పతి ఇట్లనియెను ఈ ప్ర
కారము అంటే భార్యకు పెనిమిటి చెప్పుతున్నాడు

త్రి కారణము లేక పెండవు
దారుణినాపదలు సంపదలు నిండునకై
యూరాటు పడిరమాధిప
దూరుటకారుటయు దగదు తొరయుబునయునా

టీక హేతువలేనిది అనగా పాపపుణ్యములను చేయునది భూమియందు
కష్టములు న్నా సుఖపడే భాగ్యములునూ న్నా పొందవు ఇందు నిమిత్త
మై పరితాపమును పొంది లక్ష్మీదేవికి పెనిమిటి అయిన విష్ణుదేవుని ప
ద్మములవంటి కన్నులు గల దానా నిందించడమును న్నా మనస్సులో కోరు
కొనడవులునున్నా కూడదు

అని నిబుకాంతనూరడించెనంత నారాత్రి వేకువన యస్నందు వడనవ
ప్పంబున

టీక అని ఈ ప్రకారముగా తన భార్యను గూర్చి మనసూరావెద్ధప్పు రెట్లు
పలికెను అటు తర్వాత ఆ వేళ రాత్రి యొక్క శేషః కాలమునందు
చంద్రునివంటి ముఖము గల ఆ లక్ష్మి యొక్క కలలోను

త్రి నల్లమేను నిల్వబిరు నామము పచ్చని పట్టు శాల్వయుర్
దెల్లని దమ్మినాభిగల దేవుడు కుంకుమవన్నె పుల్గురా
బొల్లని నెక్కి నల్లు తెలుపుంగల పువ్వుల దండ దచ్చియు

తప్పిల్ల స్త్రీబాలాంబలింబాగురుబోడికాంసంగవెసర్గ్రావా వుతేగ్

టీక నల్లదేహామునున్నానిలువుగా పెట్టుకొన్నటువంటి తిరుమణి శ్రీచూర్ణము
లబొట్టునున్ని పచ్చనికాంతి గల పట్టువస్త్రము నున్ని తెల్లదామము తకలిగి
న బొంద్దునున్ని కలదేవుండు అనగా విష్ణుమూర్తి ఎర్రనికుంకుమ కాం
తికలిగిన పక్షిశ్రేష్ఠుడైన గరుత్మంతుడనే గుర్రమనెక్కి నల్లనితులసీదళములు
నున్ని తెల్లని పూలు నున్న కలిగినటువంటి వైజయంతీ మాలికను తీసు
కొని వచ్చి వెడల్పుగా పట్టినటువంటి తనయొక్క దాసిటుతోను చిగురు
వంటి మాదిగి వములు గల వైష్ణవస్త్రీకి దయాసహితమైన బుద్ధిచేతను
శీఘ్రముగాను ఇచ్చెను -

త్రిగ కరుణా వారిధి శౌరి దివ్యసుమనోగంధోల్లసన్మాల్యమా
దరగాంబొప్పనె సంగినప్పుడె యహో వైజయంతి స్వాంశవి
స్ఫురగాఢ గర్భము దాల్చి పొల్పు గడునప్పూబోడి భాస్వద్యుతిన్
హరిణాంక ప్రతిపత్కళావహమనశ్శాభ్రాంచప్రతిచింబవేన్ .

టీక దయకు సముద్రుని వంటి వాడైన అనగా అపారమైన దయ గలిగినటు
వంటి విష్ణుమూర్తి శ్రేష్ఠమైన పుష్పముల యొక్క పరిమళముచేతను-
వాసించి ఒప్పుతున్నటువంటి వైజయంతీ మాలికను మున్న నప్పేటట్లుగా
ఇచ్చినప్పుడే ఆశ్చర్యము ఆవైజయంతీ మాలికయొక్క అంశయొక్క
ప్రకాశము చేతను చంద్రుని యొక్క శుక్ల పాడ్యమి నాటి కళను వహిం
చుట వలని కాంతి చేతను ఒప్పుతున్నటువంటి పడమటి దిక్కు వలెనే ఆ వైష్ణవస్త్రీ
గర్భమును ధరించి ప్రకాశిస్తూ నున్నటువంటి కాంతి తోటి మిక్కిలి ఒప్పెను.

- ఇట్లు గర్భంబు దాల్చిన నవమాసంబులు పరిపూర్ణంబులైన యనంతరంబ -

టీక ఈ ప్రకారము గర్భమును ధరించి తొమ్మిది నెలలు నున్న సంపూర్ణములు గాగాను అటు



తర్వాతను - -

క్ష మాసంబులలోపలనే
మాసముదాన నియమమున్న మధుసూదనుడా
మాసమునని ద్రితారక
మాసము యనుప్పు శ్రావతికుమారుంగనియెన్

టీక నెలలలోపలను ఏనెలను కృష్ణుడు ముఖ్యతస్వరూపముని అన్నాడో ఆ మా
ర్గశిరమాసమునందు శ్రేష్ఠ నక్షత్ర మయ్యెడి లక్ష్మీ సమానురాలైనటువంటి ఆవై
ష్ణవస్త్రీ కొడుకును కనెను -

త్రి ఇట్లు జనించిన యకస్మారునకు క్రమంబున జాతకర్మ నామకరణాది సంస్కా
రంబులొనర్చి విప్రనారాయణాభిధానంబొసగి యుర్మాలంబున నుపనీతుం
గావించి యనంతరంబ - - -

టీక ఈ ప్రకారముగా పుట్టగాను ఆ చిన్నవానికి క్రమముగా జాతకర్మమున్ని
నామకరణమున్ను మొదలైనటువంటి కర్మములను చేసి విప్రనారాయణు
డనే పేరు గలవానిని చేసి యుక్తకాలమునందు వడుగైనవానిని గా చేసి అనగా
ఉపనయనము చేసి అటు మీదట -

క. వేదవేదాంగశాస్త్రాది విద్యలెల్ల
గురుముఖంబున బదివి తత్పరతనతడు
విష్ణుభక్తులగన్న సేవించుబుద్ధి
నెరగి మాపాదరేణువు నేనటంచు

టీక వేదములు నున్ని వేదాంగములు నున్ని శాస్త్రములు నున్ని మొదలైనటువంటి వ
దువులన్నిటిని గురువులు చెప్పగా చదువుకొని విశేషబుద్ధి చేతను ఆ
విప్రనారాయణుడు భగవద్భక్తులను మహాసేవ్యులముయుండుసాగి

లబడినేనువిూపాదములయందలి ధూళిసోకిన పలుకుతూ నమస్కరిం
చుచు — — — — —

౪౦ భక్తులకుదొండరంఘ్రిశబ్దమునకర్థము
రేణులకు పొడియనియును ద్రావిడ
భాషబరగుటఁజేసి తద్భాషఁబెనము
లతనిదొండరడిప్పొడియనుండ్రుమహాని

టీక భగవద్భక్తులకు దొండరు అనియు పాదశబ్దమునకు అడి అని ధూళికి పొ
డియనియు ఈప్రకారము ద్రావిడభాషయందు ఒప్పి ఉండడము
వల్లను ఆద్రావిడభాషచేతను ప్రబలు ఆవిప్రనారాయణునిభూ
మియందు దొండరడిప్పొడి అని అందురు — — —

౪౧ సాత్వికత్వమ్ము ప్రస్ఫుటముగ ప్రారంభించినరీతి
వినయంబు మూర్తీభవించినట్లు
కరుణామనుష్యవిగ్రహము దాల్చినపోల్కి
జ్ఞానంబు సాకారమైనవగిది —
సత్వంబు పురుషవేషము ధరించినలీల
దాస్యశరీరవంతముగు భాతి
శాంతంబు మానవజన్మమెత్తినబాడ
హరిభక్తి తనువు పొందినట్టిసరణి

౪౨ సకలకళ్యాణగుణరత్నములభిరాముగుచు
వెలయుశ్రీవైష్ణవాచారవిమలబుద్ధి
భగవదష్టాక్షరీమంత్రపరమజపప
రాయణుండగువిప్రనారాయణుండు



టీక సాత్వికభావము పురుషధర్మమును పొందినట్లుగా [illegible] వినయము
ము శరీరమును ధరించినట్లుగానున్న దయనుమానవదేహమును ధరించి
నట్లుగానున్న ఆత్మజ్ఞాన ఆకృతి తాగూడుకొనినట్లుగానున్న సత్వ
ము వెయగవేషమును ధరించినట్లుగానున్న ఓర్పు దేహముకలదియై
నట్లుగానున్న సహనము మనుష్యజన్మమును ఎత్తినట్లుగానున్న విష్ణు
భక్తి దేహమును పొందినట్లుగానున్న అనాకారరూపమును సహించినట్లు
గానుండెను — — —

— సమస్తమైనటువంటి శుభకరములైన సుగుణములనే మణులకు సము
ద్రమువంటివాడా కాంచునట్టి శ్రీవైష్ణవమతాచారమునందు పరి
శుద్ధమైనబుద్ధిచేతను నారాయణునిస్వామియొక్క ఎనిమిదివర్ణ
ములుకలిగినమంత్రము యొక్క ఉత్కృష్టమైనజపమునందు ఆస
క్తుడైనటువంటి విప్రనారాయణుడు ప్రకాశించును — —

౪౩ వనమాలికాంశమునసం
జనితంబగువాసనావశమున నతనికిన్
వనమాలికలంబుబులా
వనునకు నర్పించుబుద్ధి బనియించుటెంతయున్

టీక వైజయంతీమాలయొక్క అంశముచేత పుట్టినటువంటి పూర్వజన్మ
సంస్కారము వల్లను ఆవిప్రనారాయణునకు వనమాలికలచేతను పుష్పాల
తో వనవిష్ణువిష్ణుదేవునకు సమర్పణముచేసేబుద్ధి పుట్టడమువల్లను — —

౪౪ శాంతనిరాశైకచాతురిగల్గ
ల్పాదిసేవ్యదివిష్ణు భుజకాసగ

నబుడు వైద్యాని విభాత్మ్రబుండైనట్టు

మనువు బ్రా రద్వింపసమ్మతిసుసంగ

మనవు నిష్వాకుల వేడిన నెంన్ని దింయెసంగ

నర్పించె నాతడెంన్నదింయుంయోధ్య

నిష్వాకు పిమ్మట నేదిదా బూజించె

భానకే పతి వి భీషణాక్కింసగె

శ్లో నతడుగొనిపోవ చంద్ర చోళాధిపతికి

ఇచ్చిన వరంబు దలచి వాడే ఖ్యాతి చోళ

దేశమున నిచ్చి పెంపొనే దివ్యధామ

మట్టి శ్రీరంగ ధామంబునందు వింగుల

టీక పాంచభౌతికము లైనటువంటి ప్రాకృతులయొక్క నిర్మించబడమునం

దు ముఖ్యమైనటువంటి చమత్కారికవిగేటట్లుగా సృష్టికి మొదట

ను విష్ణుమూర్తి బ్రహ్మకు శ్రీరంగధామమును ఇచ్చినాడు బ్ర

హ్మయు సూర్యతనకు మారుడైనటువంటి మనువు వేడుకొని రంగ

ధామమును ఇచ్చినాడు ఆ ఇక్ష్వాకు అయోధ్యా పట్టణమునందు

శ్రీరంగధామమును పూజించెను ఇక్ష్వాకు పూజించిన తర్వాత శ్రీ

రంగధామమును తాను పూజచేసి సీతాదేవికి పెనిమిటి అయిన

శ్రీరాములు విభీషణునకు ఇచ్చినాడు

- ఆ విభీషణుడు కొనిపోవ అనగా లంకకు తీసుకొని పోతూనుండగా



చంద్ర చోళాధిపతి అనే రాజు కులోగడతానిచ్చిన తలు

చుకొని ఆ రాజు పరిపాలనము చేస్తూనుండే చోళదేశమునం

దు వెలసి శ్రీరంగధామము ప్రకాశించెను అటువంటి శ్రీరంగధామ

మునందు వింక్తి విన్న

శ్లో ఆదిభోగీంద్ర భోగశయ్యాస్థలమున

నుశ్రీయు దేవి సమేతుడైయున్న దేవ

దేవుగురు సాపయోధి రాజీవనాభు

ప్రేమ బూజించునవపుష్పదామకముల

టీక ఆదిశేషా హాయొక్క దేహమనే పరుపునందు ఉభయనాంచా-

రులతోటు కూడుకొన్నవాడై ఉన్నటువంటి దేవతలకు దేవుడైనటు

వంటి క్షీర సముద్రము వలెనే విస్తారమైన ఉదరము గలవాడైనటువంటి

బొడ్డునందు పద్మము కలిగినటువంటి శ్రీరంగశాయి నిత్యము తోటు

నూతన పుష్పముల యొక్క మాలికల చేతను పూజించును

ఇట్లు పూజింపుచుండి

టీక ఈ ప్రకారము పూజచేస్తూనుండి

శ్లో విరుల తోటల విరులచే సరుల నెంత

పెంపుగా స్వామికే సమర్పింపుచున్న

దీనిచే కాలి మాత్ర గబె కొని పూర్ణ

ఫలము రాదని యొక్కయు పాయమున్ని

టీక లోకుల యొక్క వనముల యందలి పుష్పుల చేతను దండలు యంత

అవిశ్రమ్ముగా శ్రీరంగస్వామికినేను సమర్పణగావుచేసూత్రాను న్నప్ప

టున్నదీనివల్లను కోరుకొనివచ్చినకూలి మాత్రమేకానిసంపూర్ణ

ఫలమురాదనుకొని ఒక ఉపాయమును గణించి ఆనగావిచారించుచూని

౪౫ ఆమహా శ్రీరంగేశ

సాధ్విమిక్కిబడమురనుసువిరభాతీరమునన్

భూమకుటంబైననెరడు

శ్రీమకుటదీపమధ్యసీమమునందున్

టీక శ్రీరంగభూమియందు శ్రీరంగనాయకస్వామికి పడమరగానువె

న్న అయినవిరాజత్ప్రతీతిగలకావేరినదియొక్క దరియందు భూ

దేవికి కిరీటమువంటిదై ప్రకాశిసూత్రానుండె శ్రీముకుంటపునేలంక

నడుమనుండె ప్రదేశమునందు - - -

౪౬ దేవార్చనానిమిత్తము

దావేరింకతోటసేయనుదలచియుండగా

తాపగ్రహస్థలచేతను

వేవిలసుచే శ్రీభూమివిలువకుగొనియొగ్న్

టీక శ్రీరంగస్వామియొక్క పూజానిమిత్తము తానువేరేఒకతోటచేసు

కొనేటందు ఊహించి ఆవిప్రనారాయణుండు ఆపట్టణమునందలి

సంసారులచేతను తొలిసంవత్సరము దున్నినటువంటిన్ని ఉత్తమక్షేత్ర

మైనటువంటి భూమిని త్రయముకు కొనెను - - -

౪౭ ఆదిమరియయు పెంత్రగాదున్నియుచ్చుగట్టి



విత్తనాలక్షయులరుదీవియలయుంచి

నాభికావేరిరభువుసాంద్రముగబ్బి

విస్మవకేతానననెత్తుగావేరినేరు - -

టీక ఆభూమినిమరిన్ని పెళ్ళలులేకుండా మెత్తనగాదున్నుకొనిగనివములు

తీర్చి అచ్చుకట్టుగట్టి పూలచెట్లయొక్క విత్తనములను చల్లిపూలతీ

గెలయొక్క అంట్లను నాటుకావేరినదియొక్క వెండుదుమ్మును దట్టి

ముగా చల్లి వేసటలేక ఏతముతో కావేటియొక్క నీళ్ళు ఎత్తెను - -

౪౮ బాదులుచేమంతులువిర

వాదులుకురువేరుగుందవాసంతికలున్

గేదంగులుగరవీరము

లాదిగ బారి దిగలుచేసే నారామమునన్

టీక బాదులు నూర్లు చేమంతులు నూర్లు సన్నజాజులు నూర్లు కురువేరు

నూర్లు మొల్లలు నూర్లు బండిగురివిందలు నూర్లు మొగలిచెట్లు నూర్లు గన్నేరు

లు నూర్లు మొదలుగాకలిగిన లతలను చెట్లను వనమునందు వెంపుగలి

గేటట్లుగాచేసెను - -

౪౯ చుట్టుపంచాదిపెట్టించికట్టైనందు

నవకముగమురాడుచేతు చలికయొకటి

నెమమునవెంచె దత్పాదభూమిపరమ

పావనంబైనయొకతులసివనంబు

టీక ఆతోటలోను చుట్టూరు నూర్లు పంచాది పెట్టించి యొన్నియముగామురా

డుచేతుల ఉల్లాయముకలిగినటువంటి ఒకచెలిక కట్టెను ఆచలికకు

ఎదుటనుండే భ్రామియందు మిక్కిలిన్ని పవిత్రమైనటువంటి ఒకతులసీ

వనమును నియతిచేతను పెంచెను

ఇవ్విధంబున బుష్పవాటి వాటింపుచునతండు

టీక ఈప్రకారముగా పూలతోట చేసుకొన్న ఆవిప్రనారాయణుడు-

గీ. సావధానంబు పదంబు సాంగముగను సాంద్రసిద్ధనుష్టానముల్

విద్యుక్తక్రియను నాచరించు దరితోపేల్చున్ బ్రపూతాత్ముడై

మధ్యేరంగశయానమూర్తికిడు సమ్మిశ్రితోమాలికల్

మధ్యాహ్నంబున గుప్తబిడ్డదనుప్రేమాద్భుతవత్సియున్

టీక అధ్యయనము యొక్క పదము సంపూర్ణమవునట్లుగాను సంధ్యావం

దనము మొదలైనటువంటి జపములను శాస్త్రోక్తప్రకారము చేసు.

ను కాలమునందు అగ్నిహోత్రమునందు హోమము చేసును పరి

శుద్ధమైన మనస్సు కలవాడై మధ్యరంగమునందు శయనించినటు

వంటి విష్ణుమూర్తికి వెసల అయినభక్తి తోడి మాలికల్ అనగా

పుష్పమాలికలను సమర్పించును మధ్యాహ్నసమయమునందు

కుక్షి అనగా కడుపు కూడు మాధుకరవృత్తిచేతను నింపించును--

క. ఈరీతి నిబద్ధవ్రతమున

ధారకముగ నవడనారాయణమునేకతన

యున్నారాముము భాషించును

భూరిసముత్సుకత శిశువు బోషించుగతిన్

టీక ఈప్రకారముగాను మధుకరాన్నమే దేహధారకము యేనేటట్టు



గాంచి ఆవిప్రనారాయణుడు నిత్యమును స్వామి ఒక్కడే ... లను అతి

శయమైన సంతోషముచేతను పిల్లలను పోషించినట్టుగాను పాలించును

సీ. శ్రీధరసేవారతుడగు

నాధరణిసురుని తోటనలరించుటకై

సాధుగతి వచ్చెనా యన

మాధవుడే తెంచె వనరమాధవుడంతన్

టీక లక్ష్మినిధరించినటువంటి విష్ణుమూర్తియొక్క కైంకర్యమునందు ఆస

క్తుడైనటువంటి ఆబ్రాహ్మణునియొక్క పూలతోటను ప్రకాశింప

చేసేటందుకై తిన్నదనముగా వచ్చినాడో అన్నట్లుగా వనలక్ష్మికి పెనిమిటు

అవుకొంచున్న వసంతుడు వచ్చెను - ఆ ఋతురువానను

సీ. మదనప్రతాపాగ్నిమంబురులతో ప్రాలెపే

మావులచిగురుబాణములు బొడిచె

నసమాయుధుని కీరసుతులకై వడిమ్రాలి

కాకులభూవితతి మొగ్గలుదనర్చె

స్మరగబుకర్ణచామరములై పున్నాగ

ములప్రసూనపుగుచ్ఛములు పొటమ్మె

బలజాస్త్రబలరేగుపులు నాగసంపగి

గమిమరుద్ధతపరాగములు నెరసె

తే. కుసుమచాపసునాశీరభూషమాగా

30 434 435 continuation of 1376 217

శ్రీ … విలాసం(?) -

కాహళీశంఖ … తెరంగు

దావ్రనానావనీరుహ … దార

కీరకలకంఠ సముదభ్రాంగికులంబు

పూక మన్మధుని రొయొక్క శారువనే అస్త్రాయొక్క గుత్తులవలెనే వేతవామిత్ర

౦నందు చిగురుటాకులగు బురులు పుట్టమురించెను మన్మధుని రొయొక్క

## నృసింహశతకము-

27 వసుధాస్థలంబున వర్ణహీనుడుగాని భవ … దుష్టాచారపరుడు
డుగాని|తడసికాసిచ్చిన దాతృశూరుడుగాని చదువనేరని శుంఠ-
జనుడుగాని|సకలమానవులు మెచ్చని కృతఘ్నుడుగాని చూడ
సాంప్రదాయి కానివాడుగాని|యప్రతిష్ఠలకు లోనైనదీనుడుగాని
మీపదధ్యాన మెఱుగని మోటుగాని|ప్రతిదినము నీదు భజనచేసినగ
నట్టి|వానికే శంకరోదయ(?) … ముక్తి|భూషణా||

28 ఇభకుంభముల మీదికెగరెడు సింహంబు మెట్టునే కుఱుచైన మూ
షకము మీదను|నవచూతపత్రాలు నములుచున్న పికంబు జుఱుకనే
జిల్లేడు కానలందు నాట|నరవిందమకరంద మనుభవించెడి తేటి పో
వునే పల్లేరు పూలకడకు|లలితమైన రసాలఫలము గోరెడు చిల్క
మిసునే బ్రమతయుమ్మెత్తకాయ|నిధము నేకోరు … దాసులైన
తడు|పరులకీర్తనల్ పాడునే యరసి చూడ|భూషణా||

29 సర్వేశ నీపాదసరసిజద్వయమందు చిత్తముంచగలేను సుదరకుండ|
నీపైన దయయుంచి నిలిచియుండెదటుట్టి జేసినన్ని లెడ్డెలు చేయకుండను|
వనజలోచన నీసువర్తమాక్షర(?) … విద్య నీస్వరూపము బూడ
నేర్పువేగ|తననామారుణసుగుణతత్వ చేసి నయుల్లు భక్తిమార్గంబు
సపాలు చేసి|ప్రేమతోనన్ను పోషించి పెంచుకొనియు|ఘనతకెక్కిం
చు నీదాసగణములోన|భూషణావికాస||

30 జీమూతవర్ణ నీమోముతో సరిరాక కమలారి యతికళంక
మునబడెను|సొగసైన నీనేత్రయుగముతో సరిరాక నళినబృందము నీ
ళ్లనడుమజేరె|కరిరాజవరద నీగళముతో సరిరాక పెద్దశంఖము బొ
బ్బపెట్టబోడ్డె|శ్రీపతి నీదివ్యరూపుతో సరిరాక పుష్పబాణుడు దుర్ని
రీక్షుడాయె|నిందిరాదేవి నిన్ను మోహించి విడక|నీకు పట్టంపురా
ణి [illegible] ముఖ్య|భూషణా వికాస||

౭౭ హరిదాసులను నిందలాడకుండితే చాలు సకల గ్రంధములెల్ల
చదివినట్లు। భిక్షమీయంగ దప్పించకుండితే చాలు చేముట్టి దానం
బు చేసినట్లు। మించి సజ్జనుల వంచించకుండితే చాలు క్రొత్త కరకంభపు
గుళ్లుగట్టినట్లు నింపుగా బవమానమిచ్చినట్లు। దేవాగ్రహారం
ములు తీయకుండితే చాలు కనకకంభపు గుళ్లుగట్టినట్లు। యొకరి వ
ర్షాశనము వుంచకుంటె చాలు పేరు కీర్తిగ సత్రాలు వెట్టినట్లు।
భూషణవికాస శ్రీధర్మపురనివాస॥

౭౮ ఇహలోకసౌఖ్యనిచ్చయింతామంటె దేహమెప్పటి దాకస్థిర
ముగాదు। యాయుష్యమున్న పర్యంతంబు పటుత్వమొక్కతీరు
ననుండదుర్వి లోన। బాల్యయౌవనము దుర్బల వృద్ధాప్యంబు మూ
డితోనుండేటి మురికిచెత్త। భ్రాంతితో దినదినాలపాడు దామనుం
కుంటె కాలమృత్యువుచేత గోలుగోడు। సహస్రారావధయంద్రి యిదిమా
యింద్రనాటకంబు। జన్మమికనొల్లనన్నేలు జలజనాభ॥ భూ॥

౭౯ భావంబు నీనామ భజన గోరుచునుండు। జిహ్వ నీకీర్తనల్ జేయ
గోరు। హస్తయుగ్మంబు నిన్నర్చించ గోరు కర్ణముల్ నీ మాటవి
నలు గోరు। తనువు నీ సేవకే పనముగా గోరును నయనముల్ నీ
దర్శనంబు గోరు। శిరము నీ దగు పాదములు మ్రొక్కగా గోరు తను
వు నీదైయుండు ధరణిలోన। స్పష్టమునైనయట్టి వేళ సతతముగ
ను। బుద్ధి నీ పాదములయందు బాయకుండు। భూ॥

౮౦ పద్మాక్ష మమకారబరమందముల దుంచు విత్తపేగిదమయ్య వెట్టిబ
ట్టి। మాపతంత్రంబైతె మదము కండ్లకు గప్పె మొగము బట్టదు కా
మమోహమునకు। బ్రహ్మదేవుండైతె పైడిదేహములై నజేసి పో
యక మమ్ము చెరిచె నతడు। తుచ్ఛమైన ఖువంటి తోలుదెము కుల
తో త్తి ముకిరికి చెత్తలుజేసి ముప్పువెట్టె। నిశరీరాయుబడిబోవుటె
కిగెమేము। కామకులమైతి మికమిమ్ముగానవేము। భూ॥

౮౧ గరుడవాహన దివ్యకౌస్తుభాలంకార రవికోటితేజ సారంగవ
రద। మణిగణాన్వితహేమ మకుటాభరణ చారు మకరకుండలవి
లాసదస్వ। కాంచనాంబర రత్నకాంచి విభూషిత సురవరార్చిత
చంద్ర సూర్యనయన। కమలనాభ ముకుంద గంగాధర స్తుత రా
జ్ఞసాంతక నాగరాజశయన। పతితపావన లక్ష్మీశ బ్రహ్మజనక। భక్త
వత్సల సర్వేశ పరమపురుష। భూషణవికాస॥

౮౨ పలుమారు దశరూపములు ధరించితివేల యొక్కరూపుగ జనించం
గలేక। యంతపైన ధరాశ్రీన దముచేరితివేల రత్నకాంచన మందిరములు
లేక। పన్నగంబున మీద పవ్వళించితివేల జలతారు పట్టుమంచములు లే
క। ఆక్షయుగల పక్షినెక్కి నాగితివేల గజతురంగాందోళికములు లేక।
వనజలోచనయిటువంటి నైచ్యములు। నాగసుగా నీకు దోచెనో సుం
దరాంగ। భూషణవికాస॥

౮౩ తిరుపతి స్థలమందు తిన్నగా నేనుంటె వెంకటేశుడు మేతవేయ్యలేడ।
పురుషోత్తమునకున్న పోయితే చాలు జగన్నాథుడన్నంబు గడపలేడ।
శ్రీరంగమునకు నే చేరపోయితె చాలు స్వామి గ్రాసము బెట్టి సాకలే
డ। కాంచీపురము ప్రవేశించినె కాలువుంటె వరదరాజులు పొట్టగ
డుపలేడ। యెందుబోకను నేను నీవుందిరమున నిలచితిని వీరాకున
హారదానకు లేదు। భూషణవికాస॥

౮౪ తామ్రపర్ణీ నాహావని పుదండిదాతవటంచు కోరి వేడుకనిస్తుగాలువ
వచ్చు। యుద్ధమార్గమునన్నెనను సరించితి నయ్యలాన్నైన బదినాళ్ళలం
తుమైన। వేషముల్ దెచ్చి నా విద్య చాతుర్యంబు జూపసాగితి నీకు సుం
దరాంగ। యానందమైతె నేనడుగవచ్చినదిచ్చి వాంఛదీర్చుము నేల
వలేవెగ। నేను నా విద్య హార్షంబుగాక పోతే। తేపతేప కు వేషముల్

నృసింహా శతకము -

దీనసుమ్మీ॥ భూషణవికాస॥

౮౭ శ్రీమహేంద్రవినుత మేమతి దురాత్ములమంచు కలలోననైన నుకం
ష్టబడవు। నీవు ప్రత్యక్షమై నిలువకుండితె వరాన దాక్షదాక్షత్తియు
క్తిదారికైనయ్యో। గట్టికాయ్యోనువెచ్చి ఘనముగా ఖండించి నీస్వరూ
పము జూసి నిలుపుకాంచు। భూప ద్విపములిచ్చి తులశితో పూజించిన
ఫ్యానివేదనత్ నీమము గను। నడుపుచును నిన్ను గొలిచెము నమ్మి మదిన।
యీ ప్రపంచంబు గలిగె మాకింతె చాలు। భూషణవికాస॥

౮౮ లక్ష్మీశ గోవింద కవికోటిసంకాశ పద్మపావనశక్త్రపాతిజాత।
యంభోజభవరుద్రజంభారిసన్నుత సామగానవిలోలసారసా
క్ష। వనధిగంభీర శ్రీవత్సకౌస్తుభవక్ష శంఖచక్రగదాసిశార్ఙ్గ
హస్త। దీనరక్షక వాసుదేవ దైత్యవినాశనాతదాచీర్ణదివ్యనా
గశయన। చారునవరత్నకుండలశ్రవణయుగళ। విబుధవందితపా
దాబ్జ విశ్వరూప। భూషణవికాస॥

౮౯ నాగేంద్రశయన నాపై మోహధుర్యంబు మూడుకన్నుల సాంబ
మూర్తిగారు। పంకజాతాత్మనిబలమాత్రము వెల్ల భారతీప
తిమైనబ్రహ్మదేవరుకు। మకుటైకభారి నీమాయసామర్థ్యంబు వ
సుధలో బలిచక్రవర్తికెరుక। పరమాత్మ నీదగు పద్మినారత్వంబు వ
శశతాత్ముల పురందరునకెరుక। శివునకెరుక గుణికధిటించ వెల్లి। నకు
లకెరుక గాదె వికైనవ్యవహార। భూషణవికాస॥

౯౦ అరిందమోమైన నిన్ను డుగవచ్చిదరంచు క్షీరసాగరమందు జేరినావు।
నీచుట్టు సేవకుల్ నిలుపోకుండంగ శ్రీయుదసర్పము మీద బండినావు।
భక్తబృందము వెంటబడి చేరించదరంచు నగసి పొంచియెద పక్షినెక్కినావు।
దాసులు నీద్వారమాసించకుండంగ మంచియోధులకావిలుంచి
నావు। లోపుగలవాడవైతివి లోగుమేము। నిన్ను జూతుము మాతం
త్రనేరజాక్ష॥ భూషణవికాస॥

౯౧ నీకథల్ చెవులలో సోకుటయెటువలెగా పులకాంకురము మేన బుట్ట
ట్టువాడు। నయమైన నీదివ్యనామకీర్తనలోన మగ్నుడై దేహంబు మ
రచువాడు। ప్రాలంబునను నీదుపాదయుగ్మములకు ప్రేమతో దండ
మర్పించువాడు। వాపుండరీకాక్ష హారామపతియంచు వెక్క
సక్కెలు వేయుచున్నవాడు। చిత్తకమలంబునను నిన్ను జేర్చువాడు। నీ
కులోకమునందుండు నీరజాక్ష। భూషణ॥

౯౨ నిగమగోచర నేను నీకు మొక్కుచు నట్లు వెసగాంచు పూజించవేసుసుమ్మీ।
నాకు దోచిన భూషణములు బెట్టెద మనస్కరాస్తు శ్రీమునకు నీసకల
దుమయుంతె। శ్రీదేవి భూదేవి ములు సమర్పనామయుక్తియుదమంటెనే బ
దితి విసుధనిజరులకు। కవిమిరాజ్ఞిగ కాముకలాసంగుడమంటె భా
గవీదేవి నీభార్యయయ్యె। సన్నిగలవాడవఖిలలోకాధిపతివి। నీకు
వస్తువులు చెప్పనేంతవాడ॥ భూషణవికాస।

౯౩ నవసరోజదళాక్ష నన్ను పోషించెడదాత వనీవంచు నే ధైర్యపడితి।
నామనంబున నిన్ను నమ్మినందుకు కుండిభ్వేలు నాకానరించునీలదేహా।
భక్తి భక్తి నీయంతప్రభువునైనదజూడపుడమిలోన పేరుపొగడవ
చ్చు। ముందుజేసినపాపములు నశించగజేసి నిర్వహించితినయ్యనే
నూతోడ। పరమసంతోషమాయనాప్రాణములకు। నిబుకనామది
పుకోనేరనీరజాక్ష। భూషణవికాస॥

౯౪ ఫణులపుట్టలమీద పవ్వళించినయట్లు పులులచోటుల దిరగా
యినట్లు। మకరవర్గంబున్న మడుగుజొచ్చినయట్లు గంగదాపునయుండ్లు
గట్టినట్లు। చెదులు భూమిని మంచిచాపపరచినయట్లు బాలుమిం
కలోహాలు బోసినట్లు। విత్రివానికిదానవిత్తమిచ్చినయట్లు క
ష్మగుడిశలమందుగాచినట్లు। స్వామినీ భక్తవరులు దుర్జనులతో
టగూడి మెజ్జిసినయట్టుల చేటువచ్చు॥ భూ॥

నృసింహశతకము

౯౭ దనుజసంహారచక్రధర నీకు దండంబు యిందిరాధిప నీకు వందనం
బు। పతితపావన నీకు బహునమస్కారముల్ నీరజాతదళా
క్ష నీకు శరణు। వాసవార్చిత మేఘవర్ణ నీకు శుభంబు మందరధ
ర నీకు మంగళంబు। కంబుకంధర శార్ఙ్గకర నీకు జయంబు దీనరక్ష
క నీకు దిగ్విజయము। సకలవైభవములు నీకు సౌఖ్యము। నిత్యకల్యా
ణములు నగు నీకు నెపుడు। భూషణవికాస॥

౯౮ మత్స్యావతారమై మడుగులోపల జొచ్చి సోమకాసురు గ్రుంచి శౌ
ర్యముగను। తెచ్చి వేదములెల్ల జీవబ్రహ్మ నలరు మెచ్చియిచ్చి
తివపు మేలుగాను। యావేదముల నియ్యనాచార నిష్ఠల ననుభవిం
చుచునుందు రవని సురలు। సకలపాపంబులు సమసిపోవునటం
చు మునుసుఖులందరు నీమహిమ దెలసి। యుండిరి లుపంతవా
రు మాయునికి దెలసి। వారికని వేగ మోక్షంబు వచ్చునెపుడు।
భూషణవికాస శ్రీధర్మపురనివాస॥

౯౯ కూర్మావతారమై కుధరంబు క్రిందను గోర్కెతో నుండవా
కామరుమిగుల। వరహావతారమై వనభూములను జొచ్చి శిక్షి
ంచవా హిరణ్యాక్షు నపుడు। నరసింహమూర్తివై గురుతుగా
గ హిరణ్యకశిపుని ద్రుంచవా గాంతిమీర। వామనరూ
పివై వసుధలో బలిచక్రవర్తిని నణపవా వైరమునను। యిట్టిప
నువెల్లసేయను రెవ్వరికిని। తగును నరసింహ నీకైతె తగును
గాక। భూషణవికాస శ్రీధర్మపురనివాస॥

౧౦౦ లక్ష్మీశ నీ దివ్యనామ సంకీర్తనల్ విన జాలకిప్పుడు వెఱ్ఱినైతి। నా
వెఱ్ఱిగుణములు నయముగా ఖండించి నన్ను రక్షించు మోహనశ్రీ
ననేత్ర। నిన్నె నమ్మితి గాని నితరదైవములనె నమ్మ వేడెప్పుడు నా
గతియు నీ। కాపాడ దయను నీవె కర్త వెత్తి ననీవె నీపాదకమలము
లే నిరతముగను। నమ్మియున్నాడ నీకటాక్షమ్ము నాకు। వేగ దయజేసి
రక్షించు వేడ వేడ। భూషణవికాస॥

౧౦౧ అమరశ్రేష్ఠ విసంత నిన్ను సరిపించినవారు ముక్తిబొందిరి వేగము ద
ము తోడ। నీపాదపద్మముల్ నెరనమ్మియున్నాడ నామోక్షం
బిమ్ము నశిసనె శ్రీరామ చిరక్షించి నరకదశ ద్రుప వేగమె నన్ను పదము నొసగియు
నిశ్చయముగ। రాపాడి నను మీరు కైంకర్యపరుడనై చెలగి మీప
సులను సేయువాడ। నను చుపలు మారు వేడ దనజ్ఞానాఖ్య। నాకు
ప్రత్యక్షముగు మనిని నమ్మినాను। భూషణవికాస॥

౧౦౨ శేషప్పయను కవి జెప్పిన పద్యముల్ చెవుల కానందమై చెలగుచుం
డు। నేనరుడైనను యిలమి నీశతకంబు భక్తితో విన్నను ఫలముగల్గు।
చెలగి యీ పద్యముల్ చేరి వ్రాసినవారు కమలాక్షు గరుణాయు
గాంతురెపుడు। నింపుగా పుస్తకంబెపుడు పూజించిన దురితజా
లంబులు కాలగిపోవు। నిష్టపుణ్యము దెలసియునెపుడు జనులు।
కష్టమునకను పఠియించగలుగు ఫలము॥ భూషణవికాస శ్రీధర్మ
పురనివాస। దుష్టసంహార నరసింహ దురితదూర॥

నృసింహశతకము సంపూర్ణము